
వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం 18 జూలై 2023



## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిది

### భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి,జూలై 17 (వాయిస్ టుడే ప్రతినిధి):- నిరుపేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని బోనగిరి ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి అన్నారు. భువనగిరి నియోజకవర్గం బీబీ నగర్ మండలకేంద్రంలో 18 మంది ముఖ్యమంత్రి సహాయనిధి కింద లబ్ధిదారులకు 6లక్షల 31 వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హాయంలో నిరుపేద ప్రజలకు పలు సంక్షేమ పథకాలు అందజేస్తుందని, ఇందులో భాగంగా అనారోగ్యంతో ఇబ్బందుల గురవుతున్న వారికి వైద్య సౌకర్యం కోసం ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ను అందజేస్తుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్క నిరుపేద ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోని, ఆరోగ్య వంతులుగా ఎదగాలని ఆయన పేర్కొన్నారు.

## నవాబ్పేట,అశ్వరావు పల్లి రిజర్వాయర్ కాలువల ద్వారా గుండాల మండలం సాగునీరు అందించాలి

### ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



భువనగిరి, జూలై 17 (వాయిస్ టుడే ప్రతినిధి) :- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో నవాబ్పేట రిజర్వాయర్,అశ్వరావు పల్లి రిజర్వాయర్ వాటి కాలువల ద్వారా గుండాల మండలంలోని చెరువులు కుంటలను నింపుట కొరకు తగు చర్యలు తీసుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఇరిగేషన్ అధికారులైన ఎస్సీ సుధీర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ విద్యాసాగర్, కాంట్రాక్టర్ ధనుంజయ తో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సమావేశము నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు.ద

## నీటి తట్టిలో పడి బాలుడు మృతి



రఘునాథపల్లి, జులై 17, (వాయిస్ టుడే).మండల కేంద్రనికి చెందిన ఎక్కల దేవి హేమంత్ అనే 11 నెలల బాలుడు బకెట్లో పడి ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. ఎక్కల దేవి గీతా, లక్ష్మణ్ దంపతులకు ఇద్దరు కుమారులు. హేమంత్ చిన్నవాడు. ఇంటి వెనకాల ఆడుకుంటూ ప్రమాదవశాత్తు బకెట్లో పడ్డాడు. ఇంట్లో ఉన్న తల్లి బాలుడు కనిపించపోయేసరికి వెతికి చూడగా బకెట్లో తలకిందులుగా పడి మృతి చెందాడు. వెంటనే బాలున్ని స్థానిక ఆర్ఎంపీ వైద్యుడు వద్దకు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడు. బాలని మృతితో తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## కరెంటు పేరుపై మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం



కరీంనగర్ రూరల్, జూలై 17 ( వాయిస్ టుడే): సబ్ స్టేషన్ లోని లాంగ్ బుక్ పరిశీలనలో భాగంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని కరీంనగర్ మండల నగ్నూరు సబ్ స్టేషన్ ను పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ నేతృత్వంలో పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులు లాంగ్ బుక్కులో ఎంటర్ చేసినటువంటి అనేకమార్లు ట్రిప్ అయ్యి రోజు కొన్ని గంటల కరెంటుపోవడం రైతు పొలాలకు 24 గంటల కరెంటు ఇవ్వడం లేదనేది నిరూపితం అయినది స్థానికంగా ఉన్న రైతులను కూడా వారితో మాట్లాడి ఎన్ని గంటల కరెంటు సరఫరా అయితుందని అడగగా వారు రోజుకు పదిగంటలు ఒక రోజు ఈ మధ్య 12 గంటలు అది కూడా అప్పుడప్పుడు ట్రిప్ అవ్వకుండా జరుగుతుందని రైతులు తెలియపరచడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక రైతులు మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ కూడా కాంగ్రెస్ హయాంలో నిర్మించినది ఈ సబ్ స్టేషన్ ద్వారా జూబ్లీ నగర్ వల్లంపాడు గ్రామాలకు కూడా కరెంటు సప్లై జరుగుతున్నది అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నాణ్యమైన విద్యుత్ 24 గంటల కరెంటు ఇస్తాం అని తెలియజేస్తూ ఈ సందర్భంగా రైతులకు కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ ఇందిరమ్మ రైతు భరోసా కరపత్రాలు పంచడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కరీంనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సాయిల రాజు, బత్తిని శ్రీనివాస్, కోట రవి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రోళ్ళ సతీష్ వసీం గ్రామ నాయకులు పాల్గొన్నారు

## ఖభార్దర్ ఎమ్మెల్యే సతీష్ బాబు.. మా కార్యకర్తల జోలికి వేస్తే మీ ఘోరీ కడతాం

### - బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్ కుమార్



హుస్నాబాద్, జూలై 17 ( వాయిస్ టుడే): ఎమ్మెల్యే సతీష్ బాబు బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలను అనేక ఇబ్బందులు పెడుతున్నారని, అక్రమ కేసులు పెడుతూ, ఫోన్ చేసి బెదిరింపులు చేస్తున్నారని, ఫ్లెక్సీలు కడితే వాటిని చింపేస్తున్నారని అలాంటి చిల్లర వేషాలు వేస్తే ఎమ్మెల్యేను ప్రజలు బొంద పెడతారని బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన బీఎస్పీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్ కుమార్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఎస్పీ కార్యకర్తలు, నాయకులు చేస్తున్న కార్యక్రమాలకు, వాటికి వస్తున్న ప్రజా ఆదరణను చూసి ఎమ్మెల్యే సతీష్ బాబు జంకుతున్నారని బీఎస్పీ కార్యకర్తలపై పోలీసుల చేత ఫోన్ చేపించి బెదిరింపులు చేస్తున్నారని, ఎమ్మెల్యే సతీష్ బాబు బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలను అనేక ఇబ్బందులు పెడుతున్నారని, అక్రమ కేసులు పెడుతూ, ఫోన్లు చేసి బెదిరింపులు చేస్తున్నారని, ఫ్లెక్సీలు కడితే వాటిని చింపేస్తున్నారని అలాంటి చిల్లర వేషాలు వేస్తే ఎమ్మెల్యేను ప్రజలు బొంద పెడతారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జి ఎనగందుల శంకర్, అధ్యక్షులు వేల్పుల రాజు, మహిళ జిల్లా కన్వీనర్ పులి నీరజ, అసెంబ్లీ మహిళ కన్వీనర్ పందిపల్లి రమాదేవి, మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ అవసరం లేదు.. 3గంటలు వ్యవసాయానికి విద్యుత్ సరిపోతుందన్న రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి

### రైతుల ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి



భువనగిరి,జూలై 17 (వాయిస్ టుడే ప్రతినిధి) :- యాదాద్రి జిల్లా భువనగిరి నియోజకవర్గం బీబీనగర్ మండలకేంద్రంలో రైతు వేదిక బీ బీ నగర్ క్లస్టర్ హాల్ లో నిర్వహించిన రైతుల ప్రత్యేక సమావేశంలో పాల్గొని రైతులతో చర్చా గోష్ఠి నిర్వహించిన భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి. ఉచిత విద్యుత్ పై రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో రైతులందరు సంతోషంగా ఉన్నారు అని అన్నారు. దేశం లో హర్యానా,పంజాబ్ కంటే ఎక్కువగా పంటలు పండించే రాష్ట్రంగా తెలంగాణా రాష్ట్రం ముందుందని దీనికి కారణం కేసీఆర్ ఇచ్చే 24 గంటల ఉచిత విద్యుత్ వల్లనే పంటలు ఎక్కువగా పండించి వ్యవసాయం రంగంలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా ఉందన్నారు. ఉచిత విద్యుత్ అవసరం లేదు 3గంటలు వ్యవసాయానికి విద్యుత్ సరిపోతుంది అని అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి బేషరతుగా రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు తో తెలంగాణ రైతుల నడ్డి విరిచి ఆంధ్రరాష్ట్రాని కృష్ణా నీటిని తీసుకెళ్తే తెలంగాణకు చుక్కనీరు లేని సమయంలో ఉచిత విద్యుత్ తో రైతులను ఆదుకున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రైతులందరు ముక్తకంఠంతో కేసీఆర్ హయాంలోనే రైతులు అభివృద్ధి చెందుతున్నారని మా రైతాంగం అంతా మళ్ళీ బి.ఆర్.ఎస్ పార్టీ కె మద్దతు ఇస్తామని అన్నారు . రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బేషరతుగా కాంగ్రెస్ పార్టీ రైతులకు క్షమాపణ చెప్పాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,



## కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలా ... కరెంట్ వెలుగుల బీఆర్ఎస్ కావాలా తెలంగాణ రైతులు తేల్చుకోవాలి

### రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్ జిల్లా జులై 17(వాయిస్ టుడే ప్రతినిధి) నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలంలోని రైతు వేదిక వద్ద నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి రైతులతో ప్రజాప్రతినిధులతో రైతులకు మూడు గంటల కరెంట్ చాలన్న వ్యాఖ్యలపై రైతు వేదిక వద్ద నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ మరియు జిల్లా యువ నాయకులు జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జెడ్పిటిసి శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ 40 ఏళ్ల నుంచి రాజకీయం లో ఉన్న రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ చార్జీలు పెంచడం జరిగింది అప్పుడు డిప్యూటీ స్పీకర్ కేసీఆర్ ఉన్నారు ఇది మంచి పద్ధతి కాదని ఆరోజే ఆయన అన్నారు. రైతులను ఇబ్బంది పెట్టిన ప్రభుత్వం చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి అప్పుడు బుద్ధి చెప్పి రైతులు, కాంగ్రెస్ను అధికారంలోకి తీసుకొచ్చాన విషయం గుర్తు చేశారు. తెలంగాణ రాకున్న ముందు కరెంటు కష్టాలు వర్ణన తీరం రైతులు వ్యవసాయం సాగు చేయాలంటే అనేక ఇబ్బందులు ఉండే, బోరు మోటర్ కాలిపోవడం, ట్రాన్స్ఫార్లు కాలిపోవడం, రైతులు పంటలు పండగ బోరు మోటార్ల కు బిల్లు కట్టకుంటే బోరు మోటర్ పీకేల్లడం రైతులపై కేసులు పెట్టడం గత ప్రభుత్వాలు కాంగ్రెస్ ప్రభుత్వం కానీ టిడిపి ప్రభుత్వం గానీ, నాణ్యత కరెంటు ఇచ్చిన దాఖలు లేవు, లో వోల్టేజ్ ఇవ్వడం, రైతులు అప్పట్లో కరెంటు లేక రాత్రింబవళ్లు వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లి పాముకాటుకు గాని విద్యుత్ ఘాతానికి గురై ఎందరో రైతులు ప్రాణాలు కోల్పోయారు, కానీ ఇప్పుడు మారింది తెలంగాణ వచ్చిన తర్వాత, వ్యవసాయమే దండగన్న.. ఇప్పుడు వ్యవసాయమే పండగ మార్చింది ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రంలో రైతుల కోసం 24 గంటలు ఉచిత కరెంటు, రైతుబంధు రైతు బీమా ఇస్తున్న ప్రభుత్వం ఒక తెలంగాణ రాష్ట్రం మాత్రమే ఇదే కాకుండా కళ్యాణ లక్ష్మి, ఫెంచన్ , ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర. కానీ కొంతమంది బీజేపీ కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ పథకాలను పక్క తోవ మళ్లించాలని, అబద్ధప్రచాలు చేయడం, మత రాజకీయాలు చేయడం చేస్తున్నారు ఎందుకంటే ప్రతిపక్ష పార్టీలకు, మాకు ఎక్కడ పుట్టగతులు ఉండవు అని కాంగ్రెస్ భయం, కాంగ్రెస్ ఉనికి చాటుకోవాలని ఇలా రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ంవంత్ రెడ్డి ఒక దొంగ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణకు అవడం దురాదుస్త కరం..కులమతాలో చిచ్చులు పెట్టేందుకే రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. బిజెపి ప్రభుత్వం మతాల పరంగా మాట్లాడం తప్ప పనిచేయడం తెలియదు మహారాష్ట్రలో బీ ఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ బీసీ ఎస్టి మైనార్టీలను ఆదుకున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రి ప్రధానమంత్రి అయితే మన రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందుతుంది మన రాష్ట్రానికి అనేక నిధులు సమకూర్చుకోవచ్చు అని ఆయన అన్నారు. ఇప్పుడు కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో పెన్షన్ 4000 పెంచి మాట్లాడాలి, కానీ ఇప్పుడు అధికారం కోసం 4000 ఇస్తామని చెప్పడం సిగ్గుచేటు, అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ముందు ఇప్పించి తర్వాత మాట్లాడండి అని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ , వివిధ మండలాలకు చెందిన, ఎంపీపీలు, జడ్పిటిసిలు, సొసైటీ చైర్మన్లు సొసైటీ డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, పార్టీ మండల అధ్యక్షులు, తదితరులు ముఖ్యంగా రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోకాళ్ల మీద కూర్చుని రీలే దీక్షలు చేస్తున్న నాయకులు

కరీంనగర్ జూలై 17(వాయిస్ టుడే )రాష్ట్ర ప్రభుత్వ జిల్లా, మండల పరిషత్ స్కూల్ స్వీపర్లను రెగ్యులర్ చేయాలని 6 రోజుల నుంచి రీలే దీక్షలు కొనసాగుతున్నాయి. మోకాళ్ల మీద కూర్చుని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ..ప్రభుత్వ స్కూల్ స్వీపర్స్ వివిధ సందర్భాల్లో 1983,1994,2017లో రెగ్యులర్ చేశారు అని తెలిపారు. మిగిలిన వారిని కూడా రెగ్యులర్ చేయాలని ఏవీఎస్ రెడ్డి కమిటీ సిఫార్సులు స్పష్టం చేసిందన్నారు. రెగ్యులర్ చేయకపోగా పీఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం ప్రమోషన్స్ కల్పించలేదన్నారు. ప్రభుత్వ స్కూల్ స్వీపర్స్ వెంటనే రెగ్యులర్ చేయాలని లేకపోతే అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట పెద్దఎత్తున ధర్నాలు చేసి, రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండ్రాల రమేష్, ఎన్డీ అలీం, బండారి శంకరయ్య, మొందయ్య, భూమయ్య, కనకవ్వ, రాజమల్లు, లింగయ్య, రాములు, రాజవీరు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట నిరసన చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి: ముల్కల కుమార్

కరీంనగర్ జూలై 17(వాయిస్ టుడే (గురుకుల సొసైటీ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు చేపట్టి, అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలని సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముల్కల కుమార్ మాట్లాడుతూ.. అన్ని గురుకుల సొసైటీలకు ఏకరూప సమయపాలన వర్తింపజేసి, గురుకులాల్లో కేర్ టేకర్ డిప్యూటీ వార్డెన్లను నియమించి ఉపాధ్యాయులకు నైట్ డ్యూటీల నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. ఆదివారం, సెలవు రోజుల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వీక్లీ హాఫ్ వర్తింపజేయాలన్నారు. హెల్త్ కార్డులు అందించి, రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలన్నారు. 2018, 2019లో నియామకమైన ఉపాధ్యాయుల ప్రొబేషన్ డిక్లరేషన్ చేసి, సీఆర్టీల సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలన్నారు. మార్చిలో రావలసిన ఇంక్రిమెంటు మంజూరు చేయాలన్నారు. అలాగే కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, గెస్ట్, పార్ట్ టైం ప్రాతిపదికపై పని చేస్తున్న ఉపాధ్యాయులకు 12 నెలలకు జీతం అందించి, సమాన పనికి సమాన వేతనం వర్తింప జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెఎఫ్ జావేద్, కోశాధికారి రాజమౌళి, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు కిషోర్ గుప్తా, దేవయ్య, రమేష్, రవి కుమార్, సుధాకర్, అరుణ, జైసింగ్, సారయ్య, మంజుల, సంతోష్, కుమారస్వామి, రాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పినపాక నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మన ఎమ్మెల్యే రేగా

### మండల అధ్యక్షుడు కోడి అమరేందర్.

అశ్వాపురం, జులై 17.(వాయిస్ టుడే న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ అధ్యక్షతన సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు నాయకత్వంలో అశ్వాపురం మండలం అభివృద్ధి తో పరిగెడుతుందని అన్నారు. మండల కేంద్రంలోని మెయిన్ రోడ్ నుండి కాల్వ బజార్ గొందిగూడెం, రామవరం, భీమవరం, తుమ్మలచెరువు, మొండికుంట ఆర్ అండ్ బి రోడ్డు వరకు సుమారు 5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు మంజూరు అయిందని నాలుగు ఐదు రోజులలోనే బీటీ రోడ్లు పనులు ప్రారంభమవుతాయి అని అన్నారు. గొందిగూడెం ఇసుక వాగు బ్రిడ్జి 7 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయని అన్నారు. మండల కేంద్రంలో సైడ్ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్ పనులు కూడా ముందుకు సాగుతున్నాయని ప్రజలు అపోహలను నమ్మవద్దని అన్నారు. సమస్య ఎక్కడుంటే కాంతారావు అక్కడ ఉండి పరిష్కరిస్తారని ఆయన అన్నారు. సోషల్ మీడియా నాయకులు,యువజన నాయకులు అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సూదిరెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మండల రైతు సమన్వయ అధ్యక్షులు గజ్జల లక్ష్మారెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, మండల సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు లంకెల రమేష్ యాదవ్, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు కోర్స దుర్గారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ ఎన్నికల శంఖరావ సభను విజయవంతం చేద్దాం

### మోడీ సభ తెలంగాణ ప్రజలకు భరోసానిచ్చే సభ..

### ప్రతి బూత్ స్థాయి కార్యకర్త సభకు స్వచ్ఛందంగా తరలి వెళ్ళాలి..

### బీజేపీ మాజీ నగర అధ్యక్షులు బేతి మహేందర్ రెడ్డి పిలుపు..



కరీంగర్ టౌన్, జూలై 17 ( వాయిస్ టుడే): శనివారం వరంగల్ లో జరిగే ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి కలను సాకారం చేసే విధంగా ఉండబోతోందని బీజేపీ మాజీ నగర అధ్యక్షులు బేతి మహేందర్ రెడ్డి శుక్రవారం ప్రెస్ క్లబ్ నిర్వహించిన మీడియా సమావేశంలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 2023 చివరలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఈ సభ ఎన్నికల శంఖరావం పూరించే సభగా ఉండబోతోందని, అందుకే ప్రతి బూత్ స్థాయి కార్యకర్త మొదలు పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు, జాతీయవాదులందరు స్వచ్ఛందంగా తరలి వెళ్లాలని ఉదయం 10 గంటలకు సభ స్థలి వద్ద ఉండే విధంగా సమయ పాలన పాటించే విధంగా కార్యాచరణ చేసుకొని వెళ్లి సభను విజయవంతం చేయాలని మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ భారీ బహిరంగ సభ కోసం తెలంగాణ సమాజం ఎదురుచూస్తున్నదని, తెలంగాణలో నివసిస్తున్న బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం, అలాగే ఆర్థికంగా చితికిపోయిన కడు పేద కుటుంబాల జీవన శైలిని మార్చే విధంగా, నిరుద్యోగ యువత ఆశలకు అనుగుణంగా ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలకు భరోసా కల్పించే విధంగా సభలో మోడీ ప్రసంగం ఉంటుందని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. అలాగే బీజేపీ సోషల్ మీడియా కార్యకర్తలు పార్టీకి వ్యతిరేకంగా, నూతన రాష్ట్ర అధ్యక్షులకు వ్యతిరేకంగా ఎలాంటి పోస్టులు పెట్టకుండా సహనంతో ఉండి పార్టీ ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని, పార్టీ సిద్ధాంతం కోసం పని చేసే కార్యకర్తలు పార్టీ ఎదుగుదల కోసం పని చేయాలని, వ్యక్తులను కేంద్రంగా చేసుకొని పని చేస్తే వ్యక్తికే లాభం చేకూరుతుందే కానీ పార్టీకి లాభం చేకూరాదనే విషయం గుర్తుంచుకోవాలని మహేందర్ రెడ్డి కార్యకర్తలకు బేతి మహేందర్ రెడ్డి కోరారు. అలాగే నూతనంగా నియామకమైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి మరియు ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మెన్ ఈటల రాజేందర్ లకు కరీంనగర్ నియోజకవర్గం పక్షాన బేతి మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు తాడూరి బ్రహ్మం, గుడిపాటి జితేందర్ రెడ్డి, వడ్డేపల్లి సుమన్, బలుసుల అనిల్, కందుకూరి వెంకటేష్, కంకటి సాగర్, రవీందర్, అవినాష్, శ్యామ్ పాల్గొన్నారు.